శ్యామలాపురం మాజీ సంస్థానాల్లో ఒకటి. సంస్థానాధిపతి భూపతి దొరవారు రాజభరణాలు పోయే నాటికే దొరవారు పెద్ద జమిందారు. రాజభరణాల్ని ఐచ్ఛికంగా వదులుకొని దేశదృష్టి నాకర్షించారు. ఎన్నటికీ అమలు కాని భూసంస్కరణల గాలి సోకకుండా పంటపొలాల్ని బంధుమిత్ర పుత్రపౌత్రాభివృద్ధి పట్టాలుగా పంచి భద్రపరచుకున్నారు. వారి రాజసం ఆధునిక రాజకీయాల్లో కూడా అభివృద్ధి చెందుతూ వుంది. మద్రాసులో లా పట్టా పుచ్చుకొచ్చిన శాస్త్రిగారు దొరవారి నర్మ సచివులు ఆంతరంగికుడి సలహాల మేరకు భూపతిగారు పాతకొత్తల మేలు కలయికయ్యారు.

ఇటీవల దొరవారు ఘనంగా షష్టిపూర్తి జరుపుకున్నారు. తమ రాజప్రాసాదమైన



# కిష్టమ్మగుడి

జ్వాలాముఖి

తాతలనాటి గడి ప్రాంగణంలో చక్కని పాలరాతి దేవాలయం కట్టించి ఏడుకొండల వాణ్ణి ఇంట్లోకి దించుకున్నారు. ధర్మ నిధులకింద సంస్థానం మణుగుల కొద్ది ఆభరణాలన్నీ యాంటిక్స్ చట్టంలోకి రాకుండా సర్కారు వారి అవసరంలేకుండా ఆధ్యాత్మీకరింపబడ్డాయి. తన ఆస్తిఅంటూ ఏదీ లేనట్టు సంస్థానాధిపతులు వి.డి యస్. అధికారుల ముందు మౌనంగా నిలబడ్డారు. ఉదార చరితుల్లుగా ఢిల్లీదాకా మార్మోగిన దొరవార్ని అధికారులు లేచి నిలబడి నమస్కారం చేసి పంపించివేశారు. పన్నులన్నీ సకాలంలో చెల్లిస్తారు. బ్యాంకులకే రుణాలిచ్చారు. పాలక పక్షానికి అనాదిగా ఆప్తులు సత్యహరిశ్చంద్రుడూ, ధర్మరాజూ దానకర్ణుడూ ముగ్గురూ ఒకే వ్యక్తిగా అవతరించారా అన్నట్లు దొరవారు కనబడతారు.

సంస్కృత పాఠశాలను పెట్టించి ఉచిత విద్యా భోజన వసతి సౌకర్యాల్ని కల్పించి తమ గడికి ప్రాచ్య సౌందర్యాన్ని కూడా

సంతరించిపెట్టారు. అద్దాల కళా భవనంలో లలిత కళలు పోటీపడి ఆడుతుంటాయి. క్రతువులకు, కవి సమ్మేళనాలకు, పాటకచ్చేరీలకు, హరికథా కాలక్షేపాలకు, శ్రీరామ నవరాత్రులకు అనాదిగా కొదవలేదు. సంవత్సరానికి ఇద్దరో ముగ్గురో పెద్ద నాయకులు వచ్చి గడి అతిథి గృహంలో రాజ మర్యాదలు పొంది పోతారు. అధికార్లు గడిలో ప్రవేశించే పిలుపుకోసం పడిగాపులు కాస్తారు. కూచిపూడి, మణిపురి, కథాకళీ, భరతాది నాట్యాలు జరుగుతూవుంటాయి. నాటకోత్సవాలు త్యాగరాజ గాన సభలు, అవధానాలు కూడా జరుగుతాయి. అయినా తరగని గుప్తధనం, దొరవారిది—

మల్లెలకు, మలయా నిలానికి పుట్టినిల్లు శ్యామలాపురం. గులాబితోటలో గోష్ఠులు జరుగుతూ వుంటాయి- దొరవారి రస పిపాస రాజకీయ చదరంగం చాలకాలం దాకా తిరుగులేని నర్తనశాల - కలిసిరాని కాలం వచ్చినట్లు పూలనమ్మినచోటే కట్టెలమ్మవలసి వస్తుందేమోనని రాజకీయ దిగులు దొరవారిని పీడిస్తూవుంది. ధర్మజూదరి పాచికలు పారని ఎత్తులు చుట్టుముట్టుతున్నాయి-

ఫ్యూడల్ బింకానికికాలం చెల్లిపోయిందని భావించే గత్యంతరంలేక ఆ సాయంత్రం దొరవారు సామాన్య జనులతోపాటు సకుటుంబ సపరివారంగా నడుస్తున్నారు-అయ్యో దొరవారు నడుస్తున్నారే

## నీవు మీటిన పాట

సాంధ్య నీహారికల్లో
నీ పాట నా ప్రాణాన్ని పెనవేసుకున్నవేళ
వ్రేలాడే మబ్బు గుత్తుల మధ్య నుంచి
కదిలివ చుక్కల్లాటి నీ కళ్ళు
విరిగిపడే నురుగు తునక కొసనవ్వు
చూపుకావలి అంచుదాకా
కడలి పొంగులా ఆక్రమిస్తూ
కలల దారుల కమ్ముకొస్తే
మధువనీ
ఆ క్షణం
నిర్లిప్తపు పొదల మధ్య
జారిన వెన్నెల రేక!

—ఘంటసాల నిర్మల

అంటూ జనం సాష్టాంగపడుతున్నారు. మందస్మిత వదనారవిందులై దొరవారు మందగమనం చేస్తున్నారు.


"మహాశయులారా మిమ్మల్నందర్నీ ఈవేళ ఇలాదర్శించుకోవడం నాసౌభాగ్యం. జనమంటే జనార్దనుడి ప్రతిరూపమే. (చప్పట్లు) మన సంస్థానంలో జన కల్యాణానికి జనార్దనుని నిత్యారాధనకులోటులేదు. చదువుకు, సంస్కారానికి కొరత లేదు. ఆలయాలతో పాటు విద్యాలయాలు వున్నాయి. ఇహపర విజ్ఞానం విరాజిల్లుతూ వుంది. కాబట్టే సకాలంలో వర్షాలు పడుతున్నాయి. పాడిపంటలు అభివృద్ధి చెందుతున్నాయి. పేదలకు నిరతాన్నదానం జరుగుతూనే వుంది. అంతా మీ చలవ. ఆ జనార్థనుడి చలవ - నాకు రెండూరెండు కళ్ళు - (చప్పట్లు)

ఆధునిక నాగరికత ఆధ్యాత్మిక చింతనను దూరం చేస్తూవుంది. ఆ ప్రమాదం నుంచి మనల్ని కాపాడడానికే బాలయోగి యతీంద్రుల వారి పాదపద్మాలు సస్యశ్యామల సుక్షేత్రమైన శ్యామలాపుర సంస్థానంలో విరిశాయి. వారిక్కడే చిరస్థాయిగా వుండిపోవలసిందిగా మీ అందరి తరపున ప్రార్థిస్తున్నాను (చప్పట్లు). వారికిక్కడే ఒక ఆశ్రమాన్ని కటిస్తాను (నినాదాలు) ఆ ప్రక్కనే గోశాలను ఏర్పాటు చేస్తాను (హర్షధ్వానాలు) అందుకు సూచకంగా ఆవు-దూడను సాలంకృతంగా స్వామివారికి సమర్పించుకుంటున్నాను. (శాస్త్రిగారు ఆవు - దూడల్ని వేదికమీదకి తెచ్చి స్వామివారికి దండంపెట్టి గుంజకుకట్టి పచ్చగడ్డివేసి కొబ్బరికాయలుకొట్టి మంగళహారతి పట్టారు. అంతా క్షణాలమీదుగా జరిగిపోయింది. ఆవు దూడ అంబా అని అరుస్తుంటే మైకుకూడా ప్రతిధ్వనిస్తూవుంది. అసౌకర్యాల్ని వారించడానికి అంగబలంవారు ఆవుదూడల్ని దువ్వుతున్నారు..) ఈ గోశాలను క్రమంగా 'డైరీఫారమ్'లా అభివృద్ధిచేసి ఇక్కడి పేదలకు ఉపాధి కల్పిస్తాను-రోజూ గుడిశలవారికి మజ్జిగ - పిల్లలకు పాలు ఉచితంగా అందజేస్తాను. (చప్పట్లు ఆగడంలేదు - ఆగిఆగి మాట్లాడుతున్నారు దొరవారు)

దాదాపు వందా పాతికెకరాల పైచిలుకు ...రక్షేత్రం ఇక్కడ వుంది. దాన్ని ...తంగా హరిజన సోదరులకు సాగు ...కోమని రాసిస్తాను. రేపు కలెక్టరుగారి ...క్షంలో గడిలో పట్టాలు ఇస్తాను. ...నాద్‌లు - ప్రతిధ్వనించాయి.)

...నాడు పునరుద్దరింపబడిన కిష్టమ్మ ...అంటే వేణుగోపాలస్వామి దేవా...నికి మేమే ధర్మకర్తలం. మాకే ...పై సర్వాధికారాలున్నా, ఆలయోద్ధరణ ధర్మ కార్యానికి ఆమోదం తెలపడంతో పాటు కావలసిన సదుపాయాలన్నీ అమర్చినాం. వేంకటేశ్వరస్వామి ఆలయాన్ని కట్టించిన సంగతి మీకు తెలుసు. పట్టణం






గడిపై పే అభివృద్ధి చెందుతూ వుంది. ఈ గుడి విషయం మా దృష్టికి తేవడంలో మా వుద్యోగులు నిర్లక్ష్యం చేశారు. అలా జరిగివుంటే ఏనాడో ఆ పని జరిగిపోయేది ఎన్నో పనులమీద దేశ దేశాలు తిరిగి మాకు అన్నీ గుర్తుండవు. దృష్టికి తెస్తే ఇలాంటి పుణ్యకార్యాల్లో ఆలస్యంచేయము తెలియగానే తగు నిరయాలుచేశాము చుటు పక్క పల్లెలో కూడా ధర్మ కార్యాలకు శాస్త్రిగారు ప్రణాళిక సిద్ధంచేస్తున్నారు మన ఊరి గుండా రైలు మార్గం పడేట్లు నేనెన్ని విధాలుగాపాటుపడిందిమీకుతెలుసు ప్రభుత్వ వర్గాల్లో తాత్సారం జాస్తి. రేపటి సంవత్సరం రైలు మార్గం పడుతుందని సాధికారికంగా తెలిసింది....

మాటల్లో గోధూళి వేళకానే వచ్చింది. ఇక్కడ చిన్న దీపం కాంతి సరిపోదు.... లైట్లు వేయండి (మరచిపోయిన నిర్వాహకులు పరుగులుతీసి స్విచ్చులు వేశారు. ఫడ్ లైట్ల ఫోకస్ సరిగ్గా ఆవు దూడలమీదపడుతూ వుంది. అవి బెదరి అరచినా అనుకోకుండా చప్పట్లు మిన్నుముట్టాయి....నినాదాలు.... మొలయ్యాయి—మళ్ళీ దొరవారు....)

ఎక్కడ గోవులు అనగా పాడి బాగుంటుందో పంటలూ బాగుంటాయి. సుభిక్షంగా జనం వుంటారు....అందుకే ఆవు దూడను మీ అందరి దృష్టికి తెచ్చాను.... యోగిగారికి సమర్పించుకున్నాను ........ గోమాత మన ఆరాధ్యదైవం .... వేణు గోపాలస్వామికి ఆవులు ఇష్టం కదా!.... అందుకే గోశాల.... సెలవు........"

(చప్పట్లు - విజయధ్వానాలు)

చప్పట్లు జయజయధ్వానాల్లో తమ జనం తప్పిపోయినందుకు మండిపడుతున్నాడు ప్రత్యర్థి శ్రీపతి....తన కృషి నంతా సిద్ధాన్నంలా తన్నుకపోజూస్తున్న భూపతిని అడ్డుకోడానికే లేచాడు........యోగి ముందు బోర్లపడ్డాడు ........గులాబిపూలు పాదాలమీద పోశాడు....మళ్ళీ నమస్కరించాడు....అలాగే నడచివచ్చి మైకు ముందు సంజాయిషీకి నిలుచున్నట్లు నింపాదిగా నిలుచున్నాడు. భూపతికే మాత్రం తీసిపోనట్లుగానే శ్రీపతి

*Happy Deepawali Greetings*

Grams : STAYWELL

Phone : 22681 7 Lines

# HOTEL SUDARSAN

**Only Star Style Tourist Hotel**

**AT GUNTUR (A.P.)**

**For Your Most Comfortable Stay And Delicious Food**

Happy Diwali Greetings

Always Use

**"BALAJI" Brand**

Maida - Rawa - Atta

— : *Manufacturers* : —

THE EAST COAST FLOUR MILLS LTD.,

**TADEPALLI** (Guntur District)



సంధ్యా వందనం

చిత్రం : ఎ. భగవతిరావు. కాకినాడ


మైకును ముస్తాబు చేస్తున్నాడు.... వినయ సంపదల్ని వెదజల్లుతున్నాడు.

"బాలయోగి యతీంద్రులవారికి దండ ప్రణామములు ఆలయ ప్రారంభోత్సవానికి విచ్చేసిన భక్తకోటికి వందనాలు. ఏ ప్రయాణ సౌకర్యం లేకున్నా(నొక్కులు) వ్యయ ప్రయాసలకోర్చి ఇంత దూరం వచ్చిన ఆబాల గోపాలానికి ధన్యవాదాలు.

ఎందరో ఈ పుణ్యకార్యానికి ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ తమకు తోచిన సాయం చేశారు. దేవుడి పెళ్ళికి ఎవరు పెద్దలని చెప్పగలం!.... (నొక్కులు) అందరికీ కృతజ్ఞతలు .... శ్రీభూపతి దొరవారి ఔదార్యానికీ ధన్యవాదాలు (దీర్ఘం తీసి నొక్కాడు) వారు దానకర్ణులు (చప్పట్లు మెల్లగా రాజుకుంటున్నాయి అటు నుంచి నరుక్కువస్తున్నాడు) కిష్టమ్మగుడి మీదా కటాక్షం వేశారు. భూదానంచేశారు. మిగతాసగం నేను పూర్తి చేస్తాను. ఇక్కడి జనాలకు పూరిపాకలు సరిగా లేవు. అవన్నీ నేను వేయిస్తాను .... (చప్పట్లు....) అంచలవారీగా ఇళ్ళు కట్టిస్తాను. (జెండా బాదులు.... ఒక మూలనుంచి మొదలై మొత్తం వ్యాపించాయి) ఇక్కడ యోగిగారు రాత్రిపూట ప్రవచనానికి ముందు కొందరికి చదువు చెబుతున్నారు.... దానికో రూపం యీయడానికి ఉదయం పిల్లలకు, రాత్రి వయోజనులకు పాఠశాల పెట్టిస్తాను. సంచార ఆసుపత్రికి స్థిరనివాసం చూపి అభివృద్ధి చేస్తాను (చప్పట్లు) గోశాల పెట్టుందన్నారు. పశువుల ఆసుపత్రిని కూడా తెస్తాను (విరామంలేని చప్పట్లు). ఈ పారని ఏరుకు ఉత్తరాన మూసీనదిని మళ్లించి భూపతిగారు ఇచ్చిన పొలాలకు నీటి సౌకర్యం కలిగేట్టు చూస్తాను... హరిజన సోదరులు ఒక పూటైనా తింటారు. ఊసరక్షేత్రాన్ని నీటి వసరులులేక ఏం చేస్తారు?.. ఇక్కడ పోస్టాఫీసు పెట్టిస్తాను. మాతాశిశు కేంద్రం పెట్టిస్తాను....అమెరికా వాడి సాయాన్ని కోరి పేదలకు మధ్యాహ్న భోజనాల ఏర్పాటు చేస్తాను....(చప్పట్లు) ఈ సౌకర్యం బడిపిల్లలకు మాత్రమే (చప్పట్లు తగ్గాయి.) వారికి పాలుకూడా పోస్తాం (మళ్ళీ చప్పట్లు) ఇది అమెరికా పాలపొడి గోశాల. (నవ్వులు– అనుకోకుండానే జోకు పేలింది,)

రైలు తెప్పిస్తానన్నారు. చాలాకాలం నుంచి వింటున్నాం....అయినా రైలుకూత కూడా వినరాపడం లేదు (నవ్వులు, చప్పట్లు) పాపం భూపతిగారేం చేయగలరు? చేయగలిగిందల్లా చేశారు....ఇంతలోగా బస్సులెందుకు రాకూడదు?.... వాటిని నేను వేయిస్తాను.. నాహైవేస్‌రోడ్డు కాంట్రాక్టు పూర్తికాగానే బస్సులు నేరుగా కిష్టమ్మ గుడిదాకా వచ్చి ఆగుతాయి. (చప్పట్లు) గడిదాకాకూడా పోతాయను కోండి (డబుల్ చప్పట్లు.)

చీకటిని తిడుతూ కూచోవడం కంటే ఓ చిన్న దీపం వెలిగించడం మంచిది.... అందుకే ఆలయాన్ని పుద్ధరించాను. దాని సూచకంగానే ఇక్కడ చెమ్మెదీపం వెలిగింప జేశాను....ఈ కాంతి సరిపో దన్నారు భూపతిగారు....నిజమే, కరెంటు దీపాల్ని ఏర్పాటు చేసిందీ నేనే.(చప్పట్లు) అంతేకాదు .... హరిజనవాడలోకి రెండు దీపాలు పెట్టిస్తాను.... (చప్పట్లు) గడి చావిడి నుండి కిష్టమ్మ గుడిదాకా వీధి దీపాలు పెట్టిస్తాను. రాత్రిపూట కూడా భూపతి దొరవారు దర్శనానికి దయచేయవచ్చు.... (ఆగని చప్పట్లు....దొరవారి గాంభీర్యం పట్లులోన సడలుతూంది........ శాస్త్రిగారు....చూపులు నిలిపారు) అందువల్ల దీపం జ్యోతి పరబ్రహ్మం.... అన్నారు పెద్దలు, భూపతిగారిలా దీపాన్ని చిన్నచూపు చూడరనుకుంటాను. మీకూ వెలుగు కావాలి కదా!.... (నినాదాలు చప్పట్లు).... సెలవు వందనాలు .... తమసోమాజ్యోతిర్గమయ...."



# ఏం చేస్తావ్ బ్రదర్?

నువ్వు నమ్మినవాళ్ళే నీ చుట్టూ ఉచ్చులు బిగించి.
నవ్వుల పువ్వులకు బదులు నీపై కఠిన శిలావర్షం కురిపించి.
తమ వైఫల్యాలకు, మానసిక వైక్లబ్యాలకు నిన్ను కారణం చేసి.
దయాదీపం వెలగని చీకటి ఇంట్లో నిన్ను ఒంటరిగా వదిలేస్తే—
సమతా చిత్తవృత్తిని ప్రదర్శిస్తావా?
ఉప పాండవ కథకే ఉపక్రమిస్తావా?
ఏం చేస్తావ్ బ్రదర్?
నీతో తిరిగినవాళ్ళే ఎక్స్‌రే కళ్ళతో నిన్ను పరికించి,
తమ సర్వ జీవన రుగ్మతలకూ నిన్నే నుమానించి,
స్నేహ వృక్షం పెరగని ఎడారిమధ్య నిన్ను దిగవిడచి
దినగండం నూరేళ్ళాయుష్షుగా నిన్ను బ్రతకమంటే—
నీరవ విషాదంలో మునుగుతావా?
నిద్రలేచిన ఉగ్రసింగమై హడంగొడతావా?
ఏం చేస్తావ్ బ్రదర్?

అబద్ధాలే అన్నిచోట్లా వేదంలా వినబడినప్పుడు,
చోపిడీలే పగలు- రాత్రీ దొరతనం సాగించినపుడు
హేతువాదం ఏనుకట్టి సవారీపై ఊరేగినపుడు
మతోన్మాదం. సగటు మనిషికి బ్రెయిన్ వాషింగ్ చేసినప్పుడు,
బుద్ధమార్గమే మంచిదంటావా?
క్రుద్ధ సర్పమై కాటువేస్తావా?
ఏం చేస్తావ్ బ్రదర్?

—కొండముది శ్రీరామచంద్రమూర్తి

హర్షధ్వానాలమధ్య అటు గాలిని ఇటు మళ్ళించాడు. శ్రీపతి .... అస్త్రవిద్యా ప్రదర్శనం లాంటి అభ్యర్థుల ప్రసంగాలు ముగిశాయి. మూడో అభ్యర్థిలేడు .... మైకులు బొంయోగి ఉన్నతాసనం వైపు వాలి వందనాలు చేస్తూ ఖంగుమంటున్నాయి. లక్షమంటానాదాలు ఒక్క స్వరంలో శ్రావ్యంగా బంధించినట్లు అలౌకికవాణి అతీతంగా వినపడుతుంది.

అంతా నిశ్శబ్దం.. కలుషిత వాతావరణ నిర్మలం కావడానికి పైన ఆకాశం విచ్చుకుంటూంది. ఉజ్వల నక్షత్రాలు నేలకు దిగి బాలయోగి మాటలగుండా ప్రసారమై జనసముద్రాన్ని సుశోభితం చేస్తున్నాయి., అనిర్వచనీయ ఆనందానుభూతికి అవ్యాజ భక్తాగ్రేసరులు చేతులు జోడించి కూర్చున్నారు.

"మహాజనులారా! ఈ నాటికైనా కిష్టమ్మ గుడి పునరుద్ధరింపబడడం చాల అదృష్టం.. దానితోపాటు కిష్టమ్మ గుడి, హరిజనవాడ బాగుపడడం పెద్దల ఔదార్యం. దీన్ని మీరే శాశ్వతంగా భద్రపరచుకోవాలి. రాహుకాలం పోయి పుణ్యకాలం వచ్చిందని మైమరవక జాగరూకత వహించాలి-ఆలయ నిర్మాణానికి, పతనానికి పునరుద్ధరణకు సాంఘిక కారణాలేమిటని పరిశీలించండి. అవీ నిష్కామ కర్మలు కావు.

వయసులోనూ, విజ్ఞానంలోనూ నేను చిన్నవాణ్ణి- నా వద్ద మహిమలు లేవు- అయినా నన్ను మొదట గుర్తించి, గౌరవించి ఆశ్రయమిచ్చిన వారు కిష్టమ్మ గుడి పురజనులు. వారి సహకారంతోనే మొదట వాడలు బాగుచేశాను. గుడిని శుభ్రం చేశాను. మంచినీటి సౌకర్యం కోసం పాడుబడిన కోనేరునూ శుభ్రం చేశాను. శిథిలాలయంలో అనాథలకు ఆశ్రయం కల్పించాను....

అలికిడి విన్న శ్రీపతిగారు పథకం తయారుచేసుకుని వచ్చి ఆలయ పునరుద్ధరణ కార్యక్రమంలోకి దిగారు. ఆతర్వాత శాస్త్రిగారు వచ్చి కదలిక చూసి భూపతిగారి వంతు కట్నం చదివించారు. ఉభయులెంత చేశారో పల్లెవారంతా చేశారు. వారు శరీర కృషి చేశారు. గుడీ బాగుపడింది. వాడా బాగుపడబోతూంది.

నేటి సంక్షుభిత మానవ సమాజంకూడా పాడుబడిన కిష్టమ్మ గుడిలాంటిదే. మానవత్వపు మూలవిగ్రహం పనికిరాకుండా పోయింది. స్వార్థంతో ఊరేగిన ఉత్సవ విగ్రహాలు గుడిని మరిచి మళ్ళీ రాకుండా సందుల్లో దిగబడిపోయాయి. అందుకే గుడి చెడింది,వాడ చెడింది. ఒకరికిఒకరు కాకుండాపోయారు. మమతానురాగాలు మానవ సంబంధాలు విరిగిపోయాయి. పరదుఃఖ దుఃఖిత్వం ఎక్కడా కనిపించదు. పరదుఃఖ అసహిష్ణుత్వం ఈ నాగరికతకు అస్పృశ్య పదార్థమైపోయింది.

పాపపుణ్యాలు, మంచిచెడులు స్వార్థత్యాగాలు, శ్రమసుఖాలు మున్నగు ద్వంద్వాలమధ్య అనాదిగా సంఘర్షణ కొనసాగుతూనే వుంది. వ్యక్తిగా ఆలోచించేవారు స్వార్థం కోరి సమాజాన్ని కాటేశారు. సమష్టిగా ఆలోచించేవారు సమ్యక్ దృష్టిని అలవర్చుకొని త్యాగాన్ని వరించి ప్రేమను ఆరాధించి సమాజానికి కాంతిని ప్రసాదించారు. అయినా స్వార్థమే రాజ్యాధికారం చేస్తూ వుంది అంటే సమష్టితత్వం సమాజంలో బలంగా లేదు. ప్రలోభాల మధ్య బలహీనంగా కొట్టుమిట్టాడుతూంది. ఒకరికోసం నల్గురుకాదు, నల్గురికోసం ఒకరు. ఇదే నేటి యుగధర్మం కావాలి. ధర్మోరక్షతి రక్షితః.

పతిత మానవుడి వికృత చేష్ట అన్యాయం-దాని రెండవ భయంకర రూపమే సమాజాన్ని నాశనంచేసే పాపం. ఇది వ్యక్తితో మొదలై వ్యవస్థతో అభివృద్ధి చెందుతుంది. స్వార్థమేఅన్యాయానికి



ప్రేరణ. వాటి వికృతరూపాలే భయంకర రాజకీయాలై ప్రపంచంలో మోహరించి వున్నాయి. ఈ వికృత దృష్టే మానవాళిని నాశనం చేస్తుంది. అన్యాయాన్ని అన్ని స్థాయిలలోనూ అందరూ ప్రతిఘటించాలి. దుష్టశిక్షణ శిష్టరక్షణను నేటి పరిస్థితులకు అన్వయింపజేసి చూసుకుంటే తేలే తక్షణ కర్తవ్యమే అన్యాయ ప్రతిఘటన. అది వ్యక్తిలోను, వ్యవస్థలోనూ, ప్రాంతీయంగాను, విశ్వవ్యాప్తంగాను నిర్మూలింపబడాలి. ఏ ఒక్క చోట్లో జరిగిన దాన్ని చూసి ఆనందపడరాదు. సంతృప్తిగా వుండరాదు. ఇదిసమూలమైన మార్పు కోసం జరిగే లోక యుద్ధం. ఇది కొందరి ఆదర్శంగానే వుండిపోరాదు. అందరి ఆచరణగా అభివృద్ధి చెందాలి.

అన్యాయ స్వరూప స్వభావాల్ని సమగ్రంగా తెలుసుకోడానికి సామాజిక దృక్పథం కావాలి. అంటే సమష్టితత్వం కావాలి. చైతన్యం పొందినవాడు వందమందిని చైతన్యవంతుల్ని చేయాలి. ఒక దీపం వందదీపాల్ని వెలిగించగలదు. ఇది జ్ఞానయోగం పొందిన ఆధునిక రూపం సమాజజీవనానికి ప్రతిబంధకంగా ఏర్పడ్డ అన్యాయాన్ని తొలగించడానికి ఆచరణకు ఒక్కరూ, ఇద్దరూగాక అందరూ పూనుకోవాలి. అదే కర్మయోగ పరిపాకం. దాని పర్యవసానమే విముక్తి. స్వార్థాన్ని గెలవందే విముక్తిని సాధించలేం స్వార్థం అన్ని రంగాల్లోనూ పూవుల్లోపాముల్లా

# జీవితం

లక్కపిడతతో ఆడుతూ,
తన ముంగిలిలోకి
కళ్ళతో ఆకాశం దింపుకునే
పసిపాప తృష్ణ
బ్రహ్మాండమంత మిన్న
.... .... .... ....
ఆహా! ఎంత పెద్దదీ ప్రపంచం
ఆ చిరు దీపం కాంతికి!
.... .... .... ....
జ్ఞాపకాల కళ్ళకు
ఎంత చిన్నదీ జగతి!

మూలం : ఫ్రెంచి కవి బోదిలేర్

స్వేచ్ఛానువాదం : వెంకటరావు


జొరబడుతోంది. ఆ విషపుకాటు నుంచి తప్పుకోవాలి.

చీకటిపడగానే ఒక్కొక్క చుక్క చేరి ప్రత్యేకకాంతిని సంతరించి ఉజ్జ్వల ఉదయానికి వంతెన వేస్తాయి. దిగాలుపడిన ప్రకృతికి గాఢాంధకారంలో తరుణోపాయాన్ని చూపుతాయి - అలాగే సంక్షుభిత సమాజంలో అన్యాయ ప్రతిఘటనకు ఒక్కొక్కరూ ముందుకు రావాలి. మరి కొందర్ని ముందుకు తేవాలి. ధైర్యంగా అన్యాయాన్ని ప్రతిఘటించాలి. రాలిపోయే చుక్కలు తమ వంతు ప్రాణాన్ని ఉజ్జ్వలంగా నిర్వహించినందుకు నిర్మలంగా నిష్క్రమిస్తాయి. అలాగే విముక్తిసాధనలో మన నిష్క్రమణ దాపరికంరాదు. కారాదు. ఒకరి మరణ కారణం నలుగురాన్ని ప్రభావితం చేయగలదు కాని, జనక్షోభ కారణం వెలుగునీయదు.

లోకంలో విస్తారంగా కనిపించే నేటి దుఃఖానికి కారణం ఇతర్లనికొల్లగొట్టైనాకా స్వార్థం విజృంభించడం. అది దేవాలయాల్నీ, హరిజనవాడల్నీ దోచుకుంది. కాబట్టే అవి పాడుబడి ప్రపంచ దుఃఖానికి సూచకంగాసంతాపసందేశాలిస్తున్నాయి. వీటిని సహించడం అధర్మం కాబట్టే దేవాలయోద్ధరణతోబాటు వాటిని బాగుచేయవలెను గుడి లేకున్నా వాడ వుండగలదు. అలా మన హరిజనవాడ వుండేకాదా కాని సజీవంగా లేకుంటే పాడుబడిపోగలదు. ఈ రెండూ శిథిలం కావడానికి స్వార్థపులాపురం మహాపట్టణాభివృద్ధికి ఉరకలు వేయడమే. అందుకు పక్కూర తోటలూ వెలిశాయి. పక్కూర మిల్లు రావాలన్నది అలాగే హైవేస్, రైల్వేమార్గమూ రావాలనుకున్నాయి. అయినా దళితులపేట కొందరి దయాదాక్షిణ్యాల మీద ఊపిరి పోసుకోవాలి. ఇదేమి న్యాయం? రేపటి ఎన్నికలు మీకు న్యాయం చేయగలవా? చేయజాలవు. పాల్గొనకండి. బహిష్కరించండి మీ పోరాటం. మీ బతుకు, సత్యం చెప్పడానికి ధర్మం నడపడానికి వెనుదీయరాదు."

ఆధ్యాత్మికవాణి ఆదిభౌతికంగా మారి పతనిర్దేశాన్ని ప్రస్తుత సంక్షోభ పరిష్కారంగా చూపి మౌనం దాల్చింది. జనానికి ముఖ్యంగామార్పులానికి దిక్కుతోచలేదు. యోగి ఆలయంలోకి వెళ్ళిపోయాడు. శ్రీపతి ఇప్పుడు సమయం కావనుకుని కారుకొని వెళ్ళిపోయాడు. శ్రీపతి జనం ప్రతిస్పందనకు గుర్తైంది. భూపతి కారు తెప్పించుకొని వేగంగా వెళ్ళిపోయాడు గడికి. గడి జనం ముఖ కవళికలు మారాయి గడి ద్వారంలో ఎదురు వచ్చిన దొరసాని గారు అమంగళం సహించగాక అన్నట్టు మంగళహారతి పట్టి దిష్టి తీశారు.

"తప్పును సవరించుకునే బాధ్యత మాకు వదిలేయండి....ఎన్నికల్ని కూడా పోరాటంలో భాగంగా వాడుకుంటూ ఇంకా





**"వంపులు తిరిగీ వయ్యారంగా...."**

ఫొటో : ప్రభాకర్, హైదరాబాద్

ఆ భ్రమలకు లోనవుతున్న ప్రజల్ని చైతన్యవంతుల్ని చేయాలి. ఈ ఎన్నికల్లో నూటికి అరవైమంది ఎలాగూ పాల్గొనడం లేదు....పాల్గొనని వారికి ప్రత్యామ్నాయంగా నిర్మాణాత్మకంగా మరోటి చూపించి. దానికి తగిన కార్యక్రమం లేనిది బహిష్కరించమంటే బాగుపడేదెవరు? సాధ్యాసాధ్యాల్నిబట్టి ఆ మార్గం అనుసరించాలి. భూపతులు, శ్రీపతులు మొత్తం దేశంలో వ్యాపించి వున్నారు.... అన్నిచోట్లా వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు లేవాలి. ఆయా హక్కుల పోరాటాలు విముక్తి యుద్ధంలో విలీనం కావాలి.... భూమి కోసం రైతాంగం పోరాడుతుంది....భుక్తికోసం శ్రామికవర్గం కదులుతుంది....విముక్తి కోసం మొత్తం జాతి మహా సమరం దీర్ఘకాలందాకా చేస్తుంది. ఇది ఒకనాటి సమస్యకాదు, ఒక చోటి సమస్యకాదు....ఎన్నో సమస్యల ప్రధాన సమస్య....పరిష్కారం.... విప్లవం....దాన్ని ఈ దేశ శక్తులే కాదు మనల్ని దోస్తున్న విదేశీ శక్తులూ అడ్డుకుంటాయి. నెత్తురుటేర్లు ప్రవహిస్తాయి... అయినా జనశక్తి అజేయం....విప్లవ పర్యవసానంగానే వుత్పత్తి సాధనాలు, వుత్పత్తి ప్రజాపరం అవుతాయి. మనిషికి దోచుకోవడానికి దోచుకోవడానికి అవసరం వుండదు. మీరు మరీ మరీ నొక్కి చెప్పారే "స్వార్థం" సమాధి చేయబడుతుంది. ఈనాడు మీరు చూస్తున్న తెగిన మానవతానుబంధాలు మూడు పూవులూ ఆరు కాయలై అభివృద్ధి చెందుతాయి. యుగయుగాల తరతమ భేదాలు తొలగి మానవ లోకం ఒక కుటుంబంగా ఒక చోటికి వస్తుంది. ప్రతి వ్యక్తి మానవ వికాసానికి అందరికీ అవకాశమేగాక ఏర్పాట్లు జరుగుతున్నాయి. శక్తిసామర్థ్యాలు గుర్తింపబడతాయి. శ్రమజీవనానికి, బుద్ధిజీవనానికి నేడు ఏర్పడ్డ అమానుషమైన అఘాతం తొలగిపోతుంది. వర్గాలు రద్దవుతాయి. శ్రమ దోపిడీ రద్దవుతుంది. శీల దోపిడీ దుర్మార్గాలుండవు. మన తల్లి చెల్లెళ్ళలాంటి ఆడవాళ్ళు ఆ సమాజంలో వేశ్యావృత్తికి ఈ దోపిడీ సమాజంలోలాగా అనాగరిక వ్యాపారానికి నెట్టబడరు. ఈనాటి వేశ్యామతల్లులకు సంసార జీవితాన్ని కష్టజీవులు సగౌరవంగా ఏర్పాటు చేస్తారు...వస్తులువుండే అవసరంవుండదు. శక్తికొద్దీ పని పనికొద్దీ ఫలం అందరికీ లభిస్తుంది. అందరి పిల్లలూ బళ్ళకు పోతారు. అందరి అమ్మలూ అమ్మలుగా చూడబడతారు. ఎవరి బాల్యమూ దిక్కులేక వీధిలో గుక్కపట్టి అడుక్కోదు.... ఎవరి యవ్వనమూ ఎగబడి అరాచకం చేయదు....ఎవరి వృద్ధాప్యమూ దిక్కులేని చావు చావదు....వికలాంగులు జాతి బిడ్డలుగా చూడబడతారు. పాకీపని చేసేవాని ఆలోచనా స్థాయి ప్రొఫెసరు ఆలోచనాస్థాయి సమానంగా అభివృద్ధి చెందుతుంది. అన్ని రకాల శ్రమ జీవులు తాత్వికంగా అభివృద్ధి చెందుతారు. కన్నీళ్ళు మానవ నేత్రాలనుండి మళ్ళీ రాకుండా తుడువబడతాయి, అదే మహత్తరమైన జనశక్తి విప్లవం....చెల్లా చెదరైన జనాన్ని జనశక్తిగా మార్చాలి. వారి వర్గ పోరాటాల్లోంచి విప్లవాన్ని అభివృద్ధి చేయాలి. అదే మానవజాతి విజయపతాక....జీవితానికి ఆటుపోట్లు వున్నట్లుగానే విప్లవానికీ ఆటుపోట్లుంటాయి.

సామాజిక వైరుధ్యాల మూలకంగా బద్ధలయ్యే పోరాటాల సమిష్టి రూపమే విప్లవం.... అందులోనూ శత్రుమూలకంగా నాయకత్వ మూలకంగా సంక్షోభం తలెత్తవచ్చు.... పడవ ప్రయాణంలో పడవ బోల్తాపడితే మునిగిపోకుండా ఈది పడవను పట్టుకొని సక్రమంగా నడుపుతూ కెరటాల్ని జయించాలి.... సుడిగుండాల్ని అధిగమించాలి. మానసిక దౌర్బల్యానికి తావులేకుండా వెంటవెంట జాగ్రత్తపడాలి.

—మీ ఆలోచనలు హేతువాదాన్ని చేరుకున్నా గతి తర్కాన్ని పట్టుకోవడంలో విఫలమై భౌతికాంశాల పరిశీలనలో భావుకతకు లోనై కార్యకారణ సంబంధాన్ని గల్లంతు చేసుకుంటున్నాయి.... కారణం మీరు మీ జీవితంనుండే ఆయా వ్యక్తుల

దౌష్ట్యాలను చూసి సమస్యల్ని ఆయా వ్యక్తులకు పరిమితంచేసి చూస్తున్నారు. వ్యక్తుల దౌష్ట్యాలు విజృంభించే స్వార్థాలు సమాజనిన్నాలు - సమాజాన్ని మార్చే క్రమపరిణామ వర్గపోరాటంలోనే దౌష్ట్యాల్ని దుర్మార్గాల్ని నిర్జించాలి....మీరీ విషయం మీ ప్రసంగంలో స్పష్టా స్పష్టంగా ప్రస్తావనకు తెచ్చి అర్థాంతరంగా వదిలేశారు. ఒక స్పష్టమైనభావన భావవికాసానికికూడా చింతనా పోరాటం అవసరం - అపుడే సత్యాన్వేషణ కార్యరూపందాల్చి ఫలితం కంటిముందు నిలుస్తుంది.

సామాజిక వైరుధ్యాలు మనల్ని గల్లంతు చేయడానికి సాహసిస్తాయి. శ్రీపతి భూపతీ దోపిడీ పోటీలో అధికార దాహంలో పడ్డారు....వారిద్దరిమధ్య వైరుధ్యంవుంది . వారికి అండదండలిచ్చే సామాజిక శక్తుల మధ్యా వైరుధ్యం వుంది... అంతిమంగా ఈ స్థానిక శక్తులకు తోడ్పడే అంతర్జాతీయ దోపిడీ శక్తులకూ వైరుధ్యం వుంది .... మనదేశంలో ప్రధానంగా భూస్వామ్య విధానానికి ప్రజలకు వైరుధ్యం వుంది. అది పోరాట రూపం దాల్చేసమయానికి భూసంస్కరణల శుష్కప్రియాలు వచ్చి మన పేదప్రజల్ని మార్గచ్యుతుల్ని చేస్తాయి అయినా ఎప్పటికప్పుడు మనం కూడా ఎత్తుగడలు విప్లవం కోసం మార్చాలి కదా!

ఈ వూళ్ళో ఈ గుడికింద భూమి పేద రైతాంగానిది దాన్ని వారు సాగు చేసుకునేవారు. పారే ఏటిని తమ చెరుకు తోటల్లోకి మలుపుకున్నారు భూపతి దొరవారు. చేసేది లేక పావలా పైసలకొక ఎకరం చొప్పున తాకట్టు పెట్టి రైతులు వ్యవసాయ కూలీలయ్యారు. రైతు కూలీ సంఘాలు క్రమంగా తమ భూములు తమ కిచ్చివేయమనేసరికి వాటంచూసి వైద్యం ప్రకటించాడు భూపతి. పేద రైతుల ఈ భూమిని హరిజనులకిస్తానన్నాడు. హరిజనులకు పేదరైతులకు సంఘర్షణ పెరిగితే తమ పబ్బంగడుపుకోవచ్చని భూపతి ఎత్తుగడ - జాతీయ నాయకత్వం మొదట్నుంచీ ఆంగ్ల వారసత్వంగా విభజించి పాలించే విధానాన్నే అనుసరిస్తూ భూస్వామ్య విధానాన్ని కాపాడుతూ వుంది. మేము ఇప్పుడు పోరాట రంగం మారుస్తాం.... హరిజనులకు రైతాంగానికి ఘర్షణను నివారించి పోరాట విస్తృతిని పెంచేస్తాం.. శ్రీపతి తెలిసో తెలియకో మూసీనదిని ఎండిన ఈ ఏటి కాలువలోకి మళ్ళించేలా చూస్తానన్నాడు. హరిజన సోదరుల ద్వారా ఆ విషయం ముమ్మరంగా ముందుకు తెస్తాం. అది పరి

## విఫల ప్రేమ

*నది గలగలమని పారుతుంది*
*జీవన ధాతువులు నింపుకున్న*
*దానిలా;*
*ఎండకాంతిలో-రాత్రి వెలుగులో*
*నది ఇసుకపై నిద్రిస్తుంది*
*మృత్యువు దరిచేరిన విఫలప్రేమ*
*ఎండ వేడిలో-రాత్రి చీకటిలో-*

— సత్యవాణి చందూర్

ష్కరింపబడితే చెరుకుతోటలు ఎండిపోవాల్సిందే - భూపతి ససేమిరా ఒప్పుకోడు చెరుకుతోటల పొలాలు పక్కా పూరి పేద రైతాంగానివి.. వారిని రంగంలోకి దింపుతాం.. అన్ని సంఘాలు పని చేస్తున్నాయి.

అలాగే శ్రీపతి హైవేస్ కాంట్రాక్టు పనుల్లో కూలిరేట్లు పెంచమంటాం. కల్తీ సిమెంటు బట్ట బయలయ్యేలా యువకుల్ని రంగంలోకి దింపుతాం. మన కళాశాల విద్యార్థులే రైతుకూలీ సంఘాల చైతన్యం పెరిగేట్లు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. గడిలోని సంస్కృత విద్యార్థులు శత్రువు కదలికను తెలియ జేస్తుంటారు. అలాగే గ్రంథాలయోద్యమం మహిళా ఉద్యమం పరోక్షంగా చైతన్య భాండాగారాలుగా పనిచేస్తుంటాయి. ఇంత చైతన్యం జీవితానుభవం మానవజాతి సమస్యలపట జాలిగుండె సమాజాన్ని వుద్ధరించాలనే తపన దానికి తగిన చిత్తశుద్ధివున్న మీరు మాతోపాటు కలిసి ముందుకు సాగితే మీ దృష్టికి శాస్త్రీయ వివేచన సిద్ధిస్తుంది- మీ ఉత్కంఠకు కట్టుదిట్టమైన కార్యాచరణ సమకూరుతుంది”.


“మీ అంగ వస్త్రం ఇస్తారా.... ఈ సన్యాసి గుడ్డలు వదిలేస్తాను” ఆగంతకుడిచ్చిన అంగవస్త్రాన్ని అడ్డ పంచెలా కట్టుకున్నాడు- కాషాయ వస్త్రాల్ని కాలుతూన్న యజ్ఞ కుండంలోకి విసిరేశాడు బాలయోగి..

“ప్రజల మనిషికి కాషాయ వస్త్రాలు నవసరం.”

“సంక్షుభిత సమాజాన్ని తట్టుకోలేక విరక్తి చెంది సన్యాసం స్వీకరించి పలాయనవాదినయ్యాను.... అన్యాయ ప్రతిఘటనను ఆచరణాత్మకంగా చూపడానికి విప్లవ సుదీర్ఘయాత్రలో కర్మవీరుడ్నై ముందుకు సాగుతాను.... కొందరు కోర్కెలు మోహం మొత్తి సన్యాసం స్వీకరిస్తారు.. జీవితాన్ని పరిష్కరించుకోలేక కాషాయాలు కడ్తారు .... నాకు కోర్కెలు తెలియక కాషాయం ధరించాను..కోర్కెలు సమాజపరంగా తెలుసుకొని కాషాయాల్ని త్యజిస్తాను..మీ జ్ఞానభిక్షకు ధన్యవాదాలు.”

“ఎంత మాట.. ఇది భిక్షకాదు.... దీపాన్ని కాగడా చేయడం.”

బయటనుండి ఒక కుర్రవాడు పరిగెత్తుకొని వచ్చి ఆగంతకునితో ఆత్రంగా చెవిలో మాట్లాడాడు. లేచి నిలుచున్న ఆగంతకుడు నడుము పట్టా పుణికి చూసుకున్నాడు....కదలికల్లో వేగం తొణికిసలాడింది. “మీచే దెబ్బతిన్న భూపతి మిమ్మల్ని తుదముట్టించడానికి గడి మనుషుల్ని పంపుతున్నాడు-ఇక్కడ వుండాల్సిన అవసరంలేదు.... వెంటనే సర్దుకోండి. ఈ కుర్రవాడు మిమ్మల్ని రహస్య స్థావరానికి క్షేమంగా చేరుస్తాడు. గుడి వెనక వైపు గోడలు దూకి లంబాడి తండ గుండా ముందుకు సాగండి. దారివెంట అనవస



రంగాన్ని వదలకండి. నష్టపడు చేయకండి. కుక్కలు మొరిగినా పట్టించుకోక, నుండి మామూలు మనుషుగా నడిచి పోండి. ఈ కుర్రవాడు ముందు నడు స్తాడు...."

"మిమ్మలి ఒక్కడినే వదిలి పారి పోమంటారా?"

"నా జాగ్రత్త నే పడతాను. మీరు రంగం వదిలి పదలిపోవడం లేదు. విజయం కోసం రంగాన్ని మారుస్తున్నారు. త్వర పడండి."

అప్పటికే యోగి సామాగ్రి అంతా మూటగట్టి తెచ్చాడు కుర్రవాడు. ఉభ యులూ జాగ్రత్తగా గోడ దూకారు.

గడి మనుషులు గావుకేకలతో గుళ్ళోకి వచ్చారు - గాలించారు....కాలుతూన్న కాషాయవస్త్రాల్ని ఆత్రంగా ఆర్పి గడి ముఖం పట్టారు. తెచ్చిన లాఠీలకు బాల యోగి అవశేషాలుగా కాలీకాలని కాషా యాలు వేలాడుతూండగా తూలుతున్న గడి మనుషులు పడమటి వైపు నడుస్తు న్నారు.

లంటాడితండను దాటిన యువకు లిద్దరూ తుమ్మతోపుల్లోంచి తూర్పు వైపుకు నడు స్తున్నారు. వేగుచుక్క వెలుగులో పూర్వా శ్రమం బాలయోగి కేశవయ్యగా మారి బలిష్టమైన పిడికిలిగా సూక్ష్మకృతి దాలుస్తు న్నాడు. కోడి కూసింది. ధ్వజస్తంభం ఎక్కి దాని ద్వారా గుడిమీదకు చేరిన

# వికాసనేత్రం

ఒక్క కన్నుతో సైతం
పక్కగా చూడొచ్చు
లోకన్నుతో తరచు చూడగలిగితే
సకలాన్ని వివరించవచ్చు

— జి. రామశేషయ్య

ఆగంతకుడు గాలిగోపురం మించి సంతృ ప్తిగా ఊపిరి పీలిస్తూ.. కందికి దిగి చెరుకు తోటల వైపు నడిచాడు.

యజ్ఞకుండంలో బాలయోగి ఆత్మా హుతి చేసుకొని ముక్తి పొందాడని భూపతి జనం ప్రచారం చేస్తే కాదు హత్యేనని శ్రీపతి జనం ప్రచారంచేసింది మర్నాడు. హోమకుండం బూడిదను భక్తులు కొందరు పంచుకొని భద్రపరుచుకున్నారు. హరిజన వాడ తొణకలేదు. లంబాడి తండ బెణక లేదు. అయినా భూపతి హృదయశల్యం మానలేదు. శ్రీపతి హడావిడి ఆగలేదు.

* * *

కొన్నాళ్ళకు చెరుకుతోటల రైతులు కూలీ రేట్లు పెంచమన్నారు. వీల్లేదన్నాడు భూపతి- సమ్మె కట్టారు కూలీలు. కోత లాగిపోయాయి.. చర్చలకని పిలిచి కూలి నాయకుణ్ని గదిమించి తోసి చంపేశాడు. భూపతి. ప్రమాదమన్నా నమ్మలేదు జనం తిరుగుబాటుచేసి చెరుకు పంటనే కోసుకున్నారు పండించిన రైతులు తుపాకితో దిగిన భూపతి ముందున్న ఒగ్గుర్ని చెరుకుతోటలో కాల్చేశాడు. పంట పోగుచేస్తున్న జనం పైబడి భూప తిని పొలంలో తొక్కేశారు. తుపాకి చేతులు మారింది.

ఇంతా కొన్నాళ్ళకు హరిజనవాడవారు లంబాడి తండవారు, శ్రీపతిని కూలి రేట్లు పెంచమన్నారు.... వీల్లేదన్నాడు.... సమ్మె కట్టారు కూలీలు.... పొరుగూరినుంచి కూలీలు రావడానికి నిరాకరించారు. పిచ్చెక్కి గుడిశలకే నిప్పుపెట్టాడు శ్రీపతి. రెచ్చిపోయిన కోపం శ్రీపతిని పట్టి జీపుతో సహా దగ్ధం చేసింది. ఎన్నికలు నిరవధి కంగా వాయిదా పడ్డాయి

అధికార్లు వచ్చారు.... మంత్రాలోచన చేశారు. యాభై మైళ్ళ విస్తీర్ణం దాకా కల్లోలిత ప్రాంతాన్ని ప్రకటించారు. మూత బడిన గడిని తెరిపించి పోలీసు క్యాంపుగా మార్చారు- తలలకు వెలలు ప్రకటించినట్లు దండోరా వేయించారు.

గుడిశలు కాలాక వాడ పాడుబడింది. జనం వలసపోయారు. చేను పెరిగింది. మళ్ళీ కిష్టమ్మ గుడి భయంకరారణ్యం మధ్య చీకటి గుహలా మిగిలిపోయింది. ఈసారి గుడి పాడైపోయిందో బాగు పడిందో చరిత్ర కాలమే తేల్చిచెప్పాలి.

వెలల్ని మోస్తూన్న తలలు కిష్టమ్మ గుడిలో అప్పుడప్పుడూ సమావేశమవు తుంటే వాటిని పట్టడానికి వచ్చిన రిజర్వు పోలీసు దళాలు శ్యామలాపురం గడిలో ఇస్పేటుముక్క లాడుతూ భూస్వామ్య విధానాన్ని రక్షిస్తున్నామనుకుంటున్నాయి. హైవేస్ కాంట్రాక్టు మహారాజు సాహసించ లేదు.

కల్లోలిత ప్రాంతంలో. కిష్టమ్మ గుడి కిరణాల తూర్పులా కాంతి మండలమై రేపటిని సంధిస్తూవుంది

